బ్రిడ్జి నిర్మాణ పనులకు సహకరించాలి : కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : వికారాబాద్ బ్రిడ్జి నిర్మాణపు పనులు చేపట్టేందుకు సహకరించాలని క్రిస్టియన్ మత గురువులను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి కోరారు.గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కన్ఫరెన్స్ హాలులో మెథడిస్ట్ చర్చ్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్‌మెంబర్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ...ప్రజల సౌకర్యార్థం రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టేందుకు సహకరించాలని ,అవసరమైన స్థలం కేటాయిస్తే పనులు ప్రారంభించుకునేందుకు వీలు పడుతుందని అన్నారు. నిబంధనల మేరకు ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందించడం జరుగుతుందని ఇట్టి విషయంలో త్వరగా స్పందిస్తే ఏప్రిల్ మొదటి వారంలో పనులు చేపట్టుటకు వీలు పడుతుందన్నారు.వచ్చే జూన్ మాసం తర్వాత వర్షాలతో పాటు ఎన్నికల వాతావరణం మొదలవుతున్నందున సంప్రదింపులతో అన్ని సమస్యలను అధిగమించి,బ్రిడ్జి పనులు చేపట్టే విధంగా సహకారం అందించాలని సూచించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ,వికారాబాద్ ఆర్‌డిఓ విజయ కుమారి, తహసీల్దార్ మహేదాహతున్,ఆర్‌అండ్‌బిడిఈ శ్రీధర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్రలతో పాటు మెథడిస్ట్ చర్చ్ ఎగ్జిక్యూటివ్ బోర్డ్ సభ్యులు రెవ.స్టీవెన్,జాన్ విక్టర్,సంజయ్ కుమార్,పాల్గొన్నారు.

చీర్యాల శ్రీశ్రీశ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి వారిని దర్శించుకున్న నవీన్ మిట్టల్

కీసర, మార్చి 23, ప్రభాతవార్త

చీర్యాల శ్రీశ్రీశ్రీ లక్ష్మినర్సింహ్మస్వామి వారిని రాష్ట్ర ముఖ్యకార్యదర్శి,ఆర్థిక,రిజిస్ట్రేన్లు శాఖ,చీఫ్ ల్యాండ్ కమిషనర్ నవీన్‌మిట్టల్ విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు.గురువారం కీసర మండలంలోని చీర్యాల గ్రామంలోని శ్రీలక్ష్మినర్సింహ్మ స్వామిని ఆయన విచ్చేసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగ ఆలయ ఫౌండర్,చైర్మన్ లక్ష్మినారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.వారి శేషవస్త్రాలు,తీర్థ ప్రసాదాలు, స్వామి వారి చిత్రపటంను ఘనంగ ఆశీర్వచనం అందజేశారు. కార్యక్రమంలో కీసర ఎంపిపి ఇందిరలక్ష్మి నారాయణ, ధర్మకర్త శ్రీహరి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

చీర్యాల లక్ష్మినర్సింహ్మస్వామిని దర్శించుకున్న రాష్ట్ర ముఖ్యకార్యదర్శి నవీన్‌మిట్టల్‌ను సన్మానించిన ఆలయ చైర్మన్, ఫౌండర్స్,ధర్మకర్తలు

ఫార్మా భూ నిర్వాసితులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ

-బఫర్ జోన్ ప్రసక్తే లేదు : ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

ఇళ్ల పట్టా సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

యాచారం, మార్చి 23 ప్రభాతవార్త

యాచారంలో ఫార్మాసిటీతో యువతకు మంచి భవిష్యత్ ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాయి శరణం గార్డెన్స్‌లో మేడిపల్లి గ్రామానికి చెందిన ఫార్మా భూనిర్వాసితులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం తహసీల్దార్ సుచరిత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే, ఆర్డీవో వెంకటాచారి, ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధికి అందరూ సహకరించాలని, అపోహలకు గురవద్దని సూచించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అన్నీ ఆలోచించే నిరర్ణయం తీసుకుంటామని, కొత్తపల్లి, తక్కళ్లపల్లి గ్రామాల ప్రజలు బొక్కల కంపెనీతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అసెంబ్లీలో మాట్లాడి అట్టి సమస్యను పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. గ్రామాలకు బఫర్ జోన్‌తో సమస్య ఉండదని హామీ ఇస్తున్నానని పేర్కొన్నారు. రాజకీయం కోసం ఎవరైనా మాట్లాడినా వాటిని పరిగణనలోకి తీసుకోకూడదని కోరారు. భవిష్యత్‌లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అధునాతనంగా అభివృద్ధిపథంలో నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు కంబాలపల్లి ఉదయశ్రీ రవీందర్‌రెడ్డి, సర్పంచ్‌లు జగదీష్‌నాయక్, అరుణమ్మ, పాండురంగారెడ్డి, చిగురింత శ్రీనివాస్‌రెడ్డి, బండమీద కృష్ణ, ఎంపిటిసి మెరుగు శివలీల రమేష్, శారదా శంకర్, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్‌గౌడ్, పాశ్చా బాష, పిఎసిఎస్ డైరెక్టర్లు మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

విపక్షాల కుట్రలను ధీటుగా తిప్పికొట్టాలి

-ఆమనగల్లులో నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం
-ఎమ్మెల్యే గుర్కా, ఎమ్మెల్సీలు రమణ, వాణీదేవి
జడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్, గోలి హాజరు

ఆమనగల్లు, మార్చి23, ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ ప్రజారంజక పాలన చూసి ఓర్వలేని విపక్షాలు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాయని బిఆర్ఎస్‌పార్టీ రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ, ఎమ్మెల్సీ ఎల్. రమణ అన్నారు. విపక్షాల కుట్రలను ఎప్పటికప్పుడూ ధీటుగా ఎదుర్కుని వాటిని ధీటుగా తిప్పికొట్టేందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కంకణబద్దులై ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. గడిచిన 8ఏళ్ళ కాలంలో తెలంగాణ ప్రగతిపథంలో దూసుకుపోతుందని, సాధించిన అభివృద్ధి, ప్రభుత్వంకు లభిస్తున్న ప్రజల మద్దతును చూసి జీర్ణించుకోలేని విపక్షాలు విషం చిమ్మే కార్యక్రమాలకు తెర లేపాయని ఆయన దుయ్యబట్టారు. ఆమనగల్లు పట్టణ సమీపంలోని కల్వకుర్తి రోడ్డు వైపుగల ఆలేటి నారాయణసాగర్ ఫంక్షన్ హాలులో జరిగిన కల్వకుర్తి నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనానికి ఎల్ రమణ ముఖ్య అతిథిగా హాజరైనారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ వాణీదేవి, నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీ సింగ్, రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు 6మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నేతలు హాజరైనారు. సమావేశంకు ఫంక్షన్ హాలు ఆవరణలో పార్టీ జెండాను ఎగురవేసి ఆత్మీయ సమ్మేళనాన్ని ప్రారంభించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ ఇంచార్జీ ఎల్. రమణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. తెలంగాణలోని ప్రతి ఇంటికీ భారాసా పథకాలు చేరుతున్నాయని ఇది ప్రజలకు మరింతగా వివరించేందుకు క్షేత్ర స్థాయి నుండి పై క్యాడర్ వరకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ప్రతి కార్యకర్త పార్టీకి అంకితభావంతో పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందాలని రమణ పిలుపునిచ్చారు. పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం బిఆర్ఎస్‌పార్టీని భయపెట్టే కుట్రలకు తెర లేపిందని, ప్రజల మద్దతు బలంగా ఉన్న బిఆర్ఎస్‌పార్టీని ఎవ్వరూ ఏమీ చేయలేరన్నారు. బిజేపి, కాంగ్రెస్, ఇతర పార్టీలు ఎన్ని కుట్రలకు ప్రయత్నించినా ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్‌పార్టీ వాటిని సమర్థవంతంగా తిప్పికొడుతుందని ఎల్. రమణ అన్నారు. మారుమూల గ్రామాలలో మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయంటే అది ప్రభుత్వ కృషివల్లే సాధ్యమయిందని ఎమ్మెల్యే గుర్కా పేర్కొన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో ఏర్పడిన ప్రత్యేక రాష్ట్రం నేడు ఆశయ సాధన కోసం పరుగులు పెడుతూ అనతికాలంలోనే ఎంతో ప్రగతి సాధిస్తుందని ఆయన కొనియాడారు. తెలంగాణ సాధించిన అభివృద్ధి స్ఫూర్తితో టిఆర్ఎస్‌పార్టీ జాతీయ రాజకీయాలలోకి ప్రవేశించిందని, దేశ రాజకీయాలలో బిఆర్ఎస్‌పార్టీ విజయం సాధించడం తథ్యమని పలువురులు తమ ధీమా చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌పార్టీ స్థానిక జడ్పిటీసీలు అనురాధపత్యనాయక్, జర్పుల దశరథ్‌నాయక్, విజితారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్, డిసీసీబి డైరెక్టర్ గంప వెంకటేశ్‌గుప్త, మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ఎంపిపి జక్కు అనంతరెడ్డి, అధ్యక్షుడు పొనుగోటి అర్జున్‌రావు, ఎడ్మ సత్యం, సిఎల్ శ్రీనివాస్‌యాదవ్, నిట్టనారాయణ, ఎగిరిశెట్టి సత్యం, కమటం రాధమ్మవెంకటయ్య, దోనాదుల కుమార్, సయ్యద్ ఖలీల్, గుమ్మకొండరాజు, సురమళ్ళ సుభాష్, సోన శ్రీనునాయక్, సరితపంతునాయక్, రమేశ్‌నాయక్, విఠాయిపల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆమగనల్లులో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ జిల్లా ఇంచార్జీ,ఎమ్మెల్సీ ఎల్.రమణ

ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌తో కలిసి ఆమనగల్లులో బిఆర్ఎస్‌పార్టీ జెండాను ఎగురవేస్తున్న రమణ

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలి

-ఆలస్యంగా అధికారులు రావటంపై సభ్యులు ఆందోళన
-జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం
-పాల్గొని అవార్డుల,ప్రశంస పత్రాలను ప్రధానం చేసిన మంత్రి మల్లారెడ్డి

మూడుచింతలపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొని అవార్డులను,ప్రశంసపత్రాలను అందజేసి మాట్లాడుతున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి వి.హరికమురళీగౌడ్,పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మూడుచింతలపల్లిలో అవార్డులను,ప్రశంసపత్రాలను అందజేసి సన్మానించిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు,తదితరులు

శామీర్‌పేట, మార్చి 23, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాలని, మండల సర్వసభ్య సమావేశానికి కూడ అధికారులు ఆలస్యంగ రావటం పట్ల వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు ఆందోళన వ్యక్తం చేశారు. పలువురు మండల స్థాయి అధికారులు ఆలస్యంగ రావటం సర్వసభ్య సమావేశం కూడ ఆలస్యంగ ఆరంభమైంది. గురువారం మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హరికమురళీగౌడ్ అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగ పలువురు ప్రజాప్రతినిధులు లేచి సంబంధిత అధికారులు వచ్చే వరకు మండల సర్వసభ్య సమావేశానికి వాయిదా వేయాలని, అధికారులు ప్రజాసమస్యలపై స్పందించటం లేదని పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్‌లు చేయటంతో అధికారులు చాలా మంది ఆలస్యంగా సమావేశానికి చేరుకున్నారు. ఆ తరువాత సర్వసభ్య సమావేశం ఆరంభమైంది. పలు సమస్యలపై, అభివృద్ధిపై పలువురు సభ్యులు అధికారులను ప్రశ్నించటం జరిగింది. ప్రతి మూడు నెలలకోసారి జరిగే సర్వసభ్య సమావేశంకు అధికారులు సకాలంలో రాకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని పలువురు సభ్యులు అధికారులను నిలదీశారు. వచ్చేది వేసవి కాలం అని మిషన్‌భగీరథ నీరు సరిగ్గా రావటం లేదని, విద్యుత్ సమస్యలు కూడ ఏర్పడుతున్నట్లు, సంబంధిత అధికారులు స్పందించటం లేదని పలువురు సభ్యులు విమర్శలు వ్యక్తం చేశారు. ఎన్నిసార్లు సమస్యలు పరిష్కరించాలని అడిగినా స్పందన ఉండటం లేదన్నారు. పలువురు సర్పంచులతో పాటు ఎంపిటిసిలు గోనె హన్మంత్‌రెడ్డి, అఖిలేశ్‌రెడ్డిలు ప్రశ్నించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని పలువురు సభ్యులు తహసీల్దార్ దృష్టికి తీసుకవచ్చారు. పలు సమస్యలపై అధికారులు స్పందించాలని పలువురు ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు. సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి పాల్గొని గ్రామాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.

..అవార్డుల, ప్రశంసపత్రాల పంపిణీ..మంత్రి

ఆ తరువాత మండల స్థాయిలో పలు గ్రామపంచాయతీలకు నేషనల్ పంచాయతీ అవార్డులు మండల స్థాయిలో పలు గ్రామపంచాయతీల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులు,ప్రశంసపత్రాల పురస్కారాలను మంత్రి మల్లారెడ్డి అందజేశారు. పలువురు సర్పంచులను, సంబంధిత గ్రామ,మండల అధికారులను సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఉత్తమ గ్రామపంచాయతీలు వివిధ రంగాలలో అందుకోవటం పట్ల ఆయన వారిని అభినందించారు. గ్రామపంచాయతీల సర్పంచులకు,కార్యదర్శులకు, కంప్యూటర్ ఆపరేటర్లకు, సిబ్బందికి, పలువురు ప్రజాప్రతినిధులను మంత్రి మల్లారెడ్డి సన్మానించి ఉత్తమ గ్రామపంచాయతీలుగా రాణిస్తున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్వసభ్య సమావేశంలో నూ ఎంపిపి వి.హరికమురళీగౌడ్, ఎంపిడిఓ వత్సలాదేవి, తహసీలార్ వాణిరెడ్డి, ఎంపిఓ బి.రవి, వైస్ఎంపిపి ఎం.శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ భాస్కర్ యాదవ్, వైస్‌చైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ డి.దయాకర్‌రెడ్డి, స్థానిక సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి నాగరాజు, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, కోఆప్షన్‌మెంబర్, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు

-శ్రీవారికి టీటీడీ శేషవస్త్ర సమర్పణతో ప్రత్యేక పూజలు
-శ్రీనివాసుడికి రాష్ట్రం తరపున పట్టు వస్త్రసాలను సమర్పించిన ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి
-ఆకట్టుకుంటున్న బాలాజీ పాడుతా తీయగా సాంస్కృతిక కార్యక్రమాలు

శ్రీవారికి సమర్పించేందుకు పట్టు వస్త్రాలను ఆలయానికి తీసుకువస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్,మార్చి23 ప్రభాతవార్త

పేదల తిరుపతిగా వెలుగొందుతున్న కొడంగల్ శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోతవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి.తిరుమల తిరుపతి దేవస్థానం అర్చక బృందం ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో కొనసాగే బ్రహ్మోత్సవాలను తలపించే తీరులో స్వామివారు రోజుకో వాహనంపై ఊరేగుతు భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులు భక్తి పారవశ్యంలో పులకితులవుతున్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వేకువ జామున సుప్రభాత సేవతో మొదలుకొని స్వామివారి ఉత్సవ మూర్తులకు అభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు.అనంతరం స్వామవారికి విశేష అలంకరణలతో మోహిని అవతారంలో బాలాజీ మాడ వీధుల్లో ఊరేగుతు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.స్వామివారిని దర్శించుకున్న భక్తులు మంగళహారతులతో భక్తి పారవశ్యంతో మొక్కులు తీర్చుకున్నారు.రాత్రి వేళల్లో టీటీడీ దేవస్తానం నుంచి తీసుకువచ్చిన శేషవస్త్రాలను స్వామివారికి అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుమల తిరుపతి దేవస్థానం అర్చక మిరాశిదార్ శ్రీ పెద్దింటి వెంకట రమణ దీక్షితులు,శ్రీరవి చంద్ర దీక్షితులు స్వామివారికి శేష వస్త్రాలను సమర్పించారు.అలాగే బ్రహ్మోత్సవాల సందర్భంగా తెలంగాణా రాష్ట్రం తరపున ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించారు.అనంతరం గరుడ వాహనంపై శ్రీవారు ఆలయం నుంచి జాతర స్థలం వరకు ఊరేగుతుండగా చిన్నారుల నృత్యాలు,భక్తుల గోవింద నామస్మరణల మధ్య స్వామివారి గరుడ వాహనం ముందుకు సాగింది.కాగ బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే లంకాదాహన కార్యక్రమానికి ఆలయ ధర్మకర్తలు అన్ని ఏర్పాట్లు చేశారు.తమిళనాడు రాష్ట్రంలోని శివకాశి పట్టణానికి చెందిన బృంధం అధ్వర్యంలో జాతర స్థలంలో అర్ధరాత్రి రంగురంగుల మిరిమిట్లు గొలిపే భాణసంచాతో లంకాదాహన కార్యక్రమం అంగరంగ వైభవంగా కొనసాగనుంది.లంకాదహన కార్యక్రమాన్ని తిలకించేందుకు గాను కొడంగల్ పరిసర గ్రామాలతో పాటు తాండూర్, హైద్రాబాద్, మహబుబ్‌నగర్,కర్నాటక,మహరాష్ట్ర తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.ఇదిలావుండగా బ్రహ్మోత్సవాల్లో అలరిం చే బాలాజీ పాడుతా తీయగా సాంస్కృతిక కార్య క్రమం కన్నుల పండువగా కొనసాగుతుంది.ప్రతి నిత్యం ఆలయంలోని వరహస్వామి పుష్కరిణి సమీపంలో రాత్రి వేళల్లో స్వామివారి ఉయ్యాల సేవ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారుల ఆటాపాటలు,నృత్య ప్రదర్శనలు అందరిని ఆకట్టుకుంటున్నాయి.

టీటీడీ శేష వస్త్రాలను శ్రీవారి ఆలయానికి తీసుకువస్తున్న టీటీడీ అర్చకులు

మైనార్టీ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

-ఎంపిపి అనురాధ రమేష్

పెద్దేముల్, మార్చి 23, ప్రభాతవార్త:

మైనార్టీ సంక్షేమానికి సిఎం కేసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని యంపిపి టి.అనురాధరమేష్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని రైతువేదిక కార్యాలయంలో యంపిడిఓ లక్ష్మయ్య అధ్వర్యంలో మైనార్టీ కార్పోరేషన్ ద్వారా రుణాలను అందించేందుకు లబ్దిదారులను లక్కి డ్రా పద్దతి లో ఎంపిక చేశారు. మండలంలో 12 యూనిట్లకు గాను 329 మంది రుణాల కోసం దరఖాస్తు చేసుకోగా, లక్కిడ్రాలో 4 మంది మహిళలు, 8 మంది పురుషులను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా యంపిపి టి.అనురాధ మాట్లాడుతూ మైనార్టీలు ఆర్థికంగా ఎదిగేందుకు రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ కార్పో రేషన్ ద్వారా రుణాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. లక్కి డ్రాలో అవకాశం రానివారుఎవరు కూడా నిరుత్సాహ పడకుండా, రానున్న రోజులలో వారికి కూడా అవకాశం కల్పించడం జరుగుతుందని అన్నారు. రుణాలు పొందిన లబ్దిదారులుఆర్థికంగా ఎదిగేందుకు కృషిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ద్యావరి విజయమ్మ, వీరప్ప, తట్టెపల్లి యంపిటిసి శంకర్, యంపిఓ షేక్ సుష్మ, ఆయా గ్రామాల పంచాయతీ కార్యాదర్శులు మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

ఎంపికైన లబ్దిదారుకు కూపన్‌ను అందజేస్తున్న ఎంపిపి

ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పెండింగ్ రుణాలు అందించాలి : కలెక్టర్ నారాయణరెడ్డి

వికారాబాద్, మార్చి 23, ప్రభాతవార్త:

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ లబ్ధిదారులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రుణాలు ఏప్రిల్ 20 వరకు వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి బ్యాంకులు ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని కన్ఫరెన్స్ హాలు లో బ్యాంకర్లు, అధికారులతో డిసిసి, డి ఎల్ ఆర్ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలకు సంబంధించిన పెండింగ్ రుణాల ు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఇన్ని రోజులుగా మంజూరు చేయకపోవడంపై తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ుండి సబ్సిడీ నిధులు విడుదల అయినప్పటికీని ఇప్పటివరకు గ్రౌండ్ చేయకపోవడంపై ఎస్బిఐ బ్యాంక్ అధికారులపై తీవ్రంగా మండిపడ్డారు. ముఖ్యంగా చన్గోముల్, కంకల్, బొమ్మిరాస్పేట్, వికారాబాద్ బ్రాంచీలలో ఎక్కువగా పెండింగ్లో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నప్పుడు బ్యాంకర్లు ఇన్ని రోజులు పెండింగ్లో ఉంచడం ఎంత వరకు సమంజసం అని తీవ్రంగా మండలించారు. ఏప్రిల్ మాసం 20 నాటికి పెండింగ్‌లో ఉన్న రుణాలు గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలో పంట రుణాల క్రింద డిసెంబర్ మాసంతం వరకు రూ.2433.53 కోట్ల లక్ష్యం కాగా, ఇప్పటి వరకు రూ. 1192.54 కోట్ల రుణాలు అందజేసి 49 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. ఇట్టి లక్ష్యాన్ని మార్చ్ మాసంతం వరకు ఎట్టి పరిస్థితుల్లోనైనా 80 శాతం లక్ష్యం పూర్తి చేయాలని బ్యాంకులకు కలెక్టర్ ఆదేశించారు. రైతులు ఎక్కువ రుణాలు పొందేలా వారికి అవగాహన కల్పించాలని సూచించారు. వ్యవసాయ కాల పరిమితి రుణాల క్రింద రూ.1053.35 లక్ష్యం కాగా, రూ.428.78 కోట్ల రుణాలు అందజేసి 41 శాతం లక్ష్యం సాధించినట్లు, అలాగే సూక్ష్మ, చిన్న, మధ్య తరగతి పరిశ్రమలకు రూ.1015.74 కోట్ల రూపాయల లక్ష్యం కాగా, రూ. 121.55 కోట్ల రుణాలు అందజేసి 12 శాతం లక్ష్యం సాధించినట్లు తెలిపారు. ప్రాధాన్యత రంగాలకు లక్ష్యం రూ.5692.31 కోట్లు కాగా, రూ. 1900.74 రుణాలు అందజేసి 33.39 శాతం అలాగే ప్రాధాన్యేతర రంగాలకు రూ. 1001.59 లక్ష్యం కాగా, రూ. 513.80 కోట్ల రుణాలు అందజేసి 51.30 శాతం లక్ష్యం సాధించడం జరిగిందని తెలియజేశారు. జిల్లాలో అన్ని రంగాలకు కలిపి మొత్తం రూ.6693.90 కోట్ల రూపాయల లక్ష్యం కాగా, ఇప్పటివరకు 2414.54 కోట్ల రూపాయల రుణాలు అందజేసి 36 శాతం లక్ష్యం సాధించడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి కొరకు ఎల్ డి ఎం, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమావేశాలు నిర్వహించి రైతులు అధిక సంఖ్యలో రుణాలు పొందేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులకు పంట రుణాలు విరివిగా అందించేందుకు బ్యాంకర్లు సంబంధిత అధికారులందరూ టీం వర్క్ గా పనిచేసి ఈ యాసంగిలో 80 శాతం రుణాలు అందించే అందించగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే స్టార్టప్ ఇండియా పథకం క్రింద ఎల్ డి ఎం, జిఎం ఇండస్ట్రీస్, గిరిజన సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అధికారులు కలిసి జిల్లాలో ఈ మాసాంతం వరకు కనీసం100 దరఖాస్తుల ు స్వీకరించాలన్నారు. తిరిగి ఏప్రిల్ మాసంలో ఇట్టి అంశాలపై ప్రత్యేక సమావేశం నిర్వహించి సమీక్షిస్తానని కలెక్టర్ తెలియజేశారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార సంస్థల ఆధునీకరణ పథకం (ఖఒఈఇ) క్రింద ఇప్పటివరకు జిల్లాలో 58 యూనిట్లకు మంజూరు చేయడం జరిగిందని, ఇందులో17 యూనిట్ల ు ఇప్పటికే గ్రౌండ్ చేసినట్లు కలెక్టర్ తెలియజేశారు. ఇందులో ఒక రైస్ మిల్, రెండు బేకరీలు, రెండు ఆయిల్ మిల్లులు, ఒకటి మినీ దాల్ మిల్, స్వగృహ ఫుడ్స్, ఒకటి పిండి గిర్ని, కారం గిర్ని, పసుపు గిన్నెల ు గ్రౌండ్ చేయడం జరిగిందన్నారు. మరో 120 యూనిట్లో బ్యాంకర్ల వద్ద ప్రాసెస్ లో ఉన్నాయని, ఇట్టి వాటిని బ్యాంకర్లు వారం రోజులలో గ్రౌండ్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా రైతు ఉత్పత్తిదారుల సంస్థల పనితీరుపై కలెక్టర్ సమీక్షించారు. వీటి పనితీరు ు మెరుగుపరుస్తూ రైతులకు లాభం చేకూరేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. కూరగాయలు మరియు పండ్ల ప్రాసెసింగ్ కొరకు ఏర్పాట్లు చేయాలని దీని ద్వారా రైతులకు మేలు జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఎల్ డి ఎం రాంబాబు, ఆర్బిఐ ఏజీఎం హ ుమ కుమారి, నాబార్డ్ డీడీఎం ప్రవీణ్ కుమార్, తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ యూసఫ్ అలీ, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార

కొడంగల్ బార్ అసోసియోషన్ నూతన కమిటీ ఎన్నిక

నూతనంగా ఎన్నికైన బార్ అసోసియోషన్ కమిటీ సభ్యులు

కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త

కొడంగల్ మున్సిఫ్ కోర్టు బార్ అసోసియోషన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గురువారం కోర్టు ఆవరణలోని బార్ అసోసియోషన్ భవనంలో నిర్వహించిన న్యాయవాదుల సమావేశంలో బార్ అసోసియోషన్ అద్యక్షులుగా న్యాయవాది బీ.వెంకటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు న్యాయవాదులు తెలిపారు.అలాగే వైస్ ప్రసిడెంట్‌గా నా య్యవాది కె.సంతోష్ కుమార్,జనరల్ సెక్రటరీగా న్యాయవాది బి.భాగ్యలత,జాయింట్ సెక్రటరీగా కృష్ణంరాజు,ట్రెజరర్‌గా కె,రమేష్,లైబ్రేరియన్‌గా బి.క్రిష్ణయ్యతో పాటు కల్చరల్,గేమ్స్ సెక్రటరీగా కె.రాములులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను బార్ అసోసియోషన్ న్యాయవాదులు సన్మానించారు.

ఇమాం,మౌజన్‌లు వేతనాలు పెంచాలి

విలేకరులతో మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త

రాష్ట్రంలోని వివిధ మసీదుల్లో నమాజ్ చదివిస్తున్న మౌజాన్, ఇమాంల వేతనాలు పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కొడంగల్ పట్టణ మాజీ ఉపసర్పంచ్ ఎస్ఎం.గౌసన్ డిమాండ్ చేశారు.గురువారం ఆయన స్థానిక మక్కా మసీదులో విలేకరు లతో మాట్లాడుతూ... రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా చాలీ చాలని వేతనాలతో మసీదుల్లో మౌజాన్‌లు,ఇమాంలు కుటుంబాలను పోషించుకుంటురన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పవిత్ర రంజాన్ మాసంలో ఖర్చులు అధి కం కావడంతో పాటు రాత్రి,పగలు మసీదుల్లో ప్రార్థనలు చేయి స్తుంటారని అన్నారు.హర్యానాలో ఆరాష్ట్ర ముఖ్యమ ంత్రి అక్కడి ఇమాంలు,మౌజన్‌లకు నెలకు రూ.14వేల నుంచి రూ.16వేల వరకు అందించడం జరుగుతుందని,ఇందుకుగాను తెలంగాణా రాష్ట్రంలోను ఇమాం,మౌజన్‌లకు వేతనాలు పెంచి నెల నెల క్రమం తప్పకుండా వేతనాలు అందించి ఆదుకోవాలన్నారు. సమావేశంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

మల్కీజ్‌గూడలో పోషణ అభియాన్ కార్యక్రమం

పోషణ అభియాన్ కార్యక్రమ దృశ్యం

యాచారం, మార్చి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని మల్కీజ్‌గూడలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో గురువారం పోషణ పక్షోత్సవాల్లో భాగంగా ప్రాథమిక పాఠశాల లో బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చీర యాదమ్మ, ఉపసర్పంచ్ వల్లెపు నరేష్ పోషణ అభియాన్ కార్యక్రమ ఉద్దేశ్యా న్ని, ప్రాధాన్యతను వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిం చే పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణీలు, చిన్నారులు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అనసూయ, శ్రీశైలం, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అరుణ, అంగన్ వాడీ టీచర్ సలోమి, ఆశా కార్యకర్త మదర్సా, ఆలంపల్లి సామే ల్, ప్రమీల జంటగా వంట కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సంద ర్భంగా చిరుధాన్యాల ప్రాముఖ్యత గురించి వివరించారు.

ఎన్ఎఫ్‌సీనగర్ డ్రైనేజీ శుభ్రత పనులు

ఎన్ఎఫ్‌సీనగర్‌లో డ్రైనేజీ శుభ్రం చేయిస్తున్న కౌన్సిలర్ వెంకట్‌రెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డు పరిధిలో గురువారం డ్రైనేజీ శుభ్రత పనులు చేపట్టారు. స్థానిక కౌన్సిలర్ చందుపట్ల వెంక ట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎఫ్‌సీనగర్ బి1, సి2, సింగరేణికాలనీ ల్లో జెట్టింగ్ యంత్ర ం ద్వారా డ్రైనేజీ మాన్‌హోల్స్‌లను శుభ్రం చేయించారు. డ్రైనేజీ పైపులైన్లలో గత కొంతకాలంగా చెత్త, చెట్ల వేర్లు, మట్టి, బట్టలు పేరుకుపోయి డ్రైనేజీ రోడ్డుపై వస్తుండగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మున్సిపాలిటీ నుంచి అత్య వసరంగా జెట్‌మిషన్ తెప్పించి డ్రైనేజీ మరమ్మత్తు పనులను చేయించారు. ఇంజనీరింగ్ విభాగం రాకేశ్, పారిశుద్య సిబ్బంది యాదయ్య తదితరులు ఉన్నారు.

అబ్బసానికి మంత్రి మల్లారెడ్డి పరామర్శ

ఘట్‌కేసర్‌లో మాజీ సర్పంచ్ యాదగిరియాదవ్‌ను పరామర్శిస్తున్న మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్‌కు మాతృవియోగం కావడంతో రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పరామర్శించారు. జనచైతన్యసేవాసమితి వ్యవస్థాపకులు యాదగిరియాదవ్ తల్లి ఎల్లమ్మ ఈనెల 16న అనారోగ్యంతో మృతిచెందారు. ఈమేరకు విషయం తెలుసుకున్నా మంత్రి మల్లారెడ్డి గురువారం ఘట్‌కేస ర్‌లోని ఆమె నివాసానికి చేరుకొని కుటుంబసభ్యులను పరామ ర్శించి సంతాపం వ్యక్తం చేశారు. మంత్రి వెంట జడ్పీవైస్ చైర్మన్ బెస్త వెంకటేశ్, మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగ య్యయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాక ర్‌రెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, మల్లేశ్, నర్సింగ్‌రావు, రవీందర్, మాజీ వార్డుసభ్యులు దేవేందర్, నాయకులు అబ్దుల్‌ఖయ్యూమ్, శ్రీనివాస్‌గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

ఎదులాబాద్‌లో గౌడ సంఘం భవనం ప్రారంభోత్సవం

ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త:

గౌడ కులస్తులు ఐక్యంగా ఉండి తమ సంక్షేమానికి కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లో నూతనంగా నిర్మించిన ఆధునిక గౌడ సంఘం భవనం ప్రారంభోత్సవం గురు వారం ఘనంగా జరిగింది. రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి సంఘం భవనాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈసందర్భంగా మంత్రితో పాటు ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా, మండల నాయ కులు పాల్గొని పూజలు చేయగా ఎదులాబాద్ గౌడ సంఘం అధ్యక్షులు బింగి సురేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో వారిని శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ సంఘం భవనానికి అనుమతి ఇచ్చే విధంగా అవసరమైన ఫర్నిచర్ ఏర్పాటు చేసేందుకు సహకరిస్తామని తెలిపారు. కల్లుగీత కార్మికుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని కార్మి కులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మంత్రితో పాటు నేతలు ఐక్యతను ప్రదర్శిస్తూ జై గౌడ నినాదాలతో హోరెత్తించారు. సాయంత్రం భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ విచ్చేసి భవనాన్ని సందర్శించగా నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జడ్పీ వైస్‌చై ర్మన్ బెస్త వెంకటేశ్, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు బాలగౌని బాల్‌రాజ్‌గౌడ్, కూన వెంకటేశ్‌గౌడ్, బింగి హరిశంకర్‌గౌడ్, బోడుప్పల్ ఉపమేయర్ కొత్త లక్ష్మీ రవిగౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, సర్పం చులు కాలేరు సురేశ్, ఒరుగంటి వెంకటేశ్‌గౌడ్, పోచారం కౌన్సిలర్

ఎదులాబాద్‌లో గౌడ సంఘం ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

బాలగౌని వెంక టేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ మ్యాకల రుక్మిణి, మాజీ ఎంపిటిసిలు మంకం రవి, కందుల కుమార్, సహకార సంఘం మాజీ చైర్మన్ సార శ్రీనివాస్ గౌడ్, డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, కీసరగుట్ట డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, బిజెపి రాష్ట్ర నాయ కులు కాలేరు రామోజీ, కాంగ్రెస్ మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, రియల్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల గోవర్ధన్‌గౌడ్, ఉపస ర్పంచ్ వేముల పరమేశ్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు మెట్టు రమేశ్, గౌడ సంఘం నాయకులు బింగి బుచ్చాలు, బత్తిని కిష్టయ్య, నర్సింహ్మ, బలరాం, యాదయ్య, కిషోర్, మహేశ్, రాజేందర్, యుగంధర్, కుమార్, మహేశ్, శ్రీకాంత్, భరత్, కార్తీక్, శ్రీధర్, సాయికుమార్, ఉదయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్‌యుఐ నాయకుల ముందస్తు అరెస్ట్

ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఎన్ఎస్‌యుఐ నాయకులు

ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మండలంలోని ఎన్ఎస్‌యుఐ నాయకులను గురువారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. టిఎస్‌పిఎస్‌సీ గ్రూప్-1 పేపర్ లీకేజ్ వ్యవహా రంపై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ప్రత్యేక దర్యా ప్తు బృందం వద్దకు వెళ్తున్న నేపథ్యంలో ఆందోళ నలు జరుగకుండా కాంగ్రెస్‌పార్టీ నాయకులను ఘట్‌కేసర్ పోలీసులు వారి ఇళ్ల వద్దకు చేరుకొని అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భం గా మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు నానావత్ శివాజీనాయక్ పోలీసుల వైఖరిని ఖండించారు. సీఎం కేసీఆర్ అసమర్థపాలనతో నిరుద్యోగ యువకు నష్టం జరుగుతుందని విమరి ్శంచారు. మద్యం కుంభకోణా లు, పేపర్ లీకులపై ప్రశ్నించిన ప్రతిపక్షాలపై ప్రభు త్వం అణచివేత ధోరణి అవలంభించడం సరికాదన్నా రు. నాయకులు ధరావత్ అనిల్, వర్ధ సంతోష్, కీస దిలిప్, రామావత్ మల్లికార్జున్, బాణావత్ కార్తీక్ తది తరులను పోలీసు లు అరెస్ట్ చేసి మధ్యాహ్నం వారి సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

చురుకుగా ఈ-శ్రమ్, ఆయుష్మాన్‌భారత్ నమోదు

ఎదులాబాద్‌లోని గంగపుత్ర సంఘంలో ఈ-శ్రమ్, ఆయుష్మాన్‌భారత్ నమోదు కార్య క్రమాన్ని పర్యవేక్షస్తున్న ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, మార్చి 23, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని గంగపుత్ర సంఘం భవనంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ-శ్రమ్, ఆయుష్మాన్‌భారత్ కార్డుల నమోదు కార్యక్రమం చురుకుగా సాగుతున్నది. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి గురువారం నమోదు ప్రక్రియను పర్యవేక్షించి వివరాలు తెలుసుకున్నారు. కేంద్ర పథకాల నమోదు అనంతరం జారీ చేసే కార్డులకు లామినేషన్ ఉచితంగా చేయిం చడం, సర్వీస్‌చార్జ్‌లను ఎంపిపి ద్వారా చెల్లిస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పథకాలతో ఎంతో మేలు జరుగుతుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి సూచించారు. ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కాలేరు రామోజీ, గ్రామశాఖ అధ్యక్షులు కుమారస్వామి, గంగపుత్ర సంఘం అధ్యక్షులు బాలక్రిష్ణ పాల్గొన్నారు.

పొన్నాల్ నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణంకు భూమి పూజ

పొన్నాల్ గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం కోసం భూమిపూజ చేసిన సర్పంచు బి.సుకన్యసత్యనారాయణగౌడ్,పాల్గొన్న ఉపసర్పంచు,వార్డునభ్యులు, తదితరులు

శామీర్‌పేట, మార్చి 23, ప్రభాతవార్త

పొన్నాల్ గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణంకు ఆ గ్రామ సర్పంచు బి.సుకన్యస త్యనారాయణగౌడ్ భూమి పూజ చేశారు. గురువారం శామీర్‌పేట మండలంలోని పొన్నా ల్ గ్రామపంచాయతీ నూతన భవనం నిర్మాణం కోసం భూమి పూజా కార్యక్రమం జరిగింది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 20లక్షల రూపాయలు నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మాణంకు నిధులు మంజూరు ఉన్నట్లు సర్పంచు బి.సుకన్య సత్యనారాయణగౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచు గడ్డం రమేశ్, వార్డుస భ్యులు కలికోట ప్రభాకర్, మమతా, కోఆప్షన్ నారాయణరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్ వికాస్, మమత, కాంట్రాక్టర్ జగన్, సిబ్బంది, పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళులు

శామీర్‌పేట, మార్చి 23, ప్రభాతవార్త : స్వాతంత్ర్య సమరయోధులు, ఉద్యమకారుడు భగత్‌సింగ్ 92వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహంకు పలువురు కాంగ్రెస్ నాయ కులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గురువారం శామీర్‌పేట మం డలం దేవరయాంజాల్‌లో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసిసెల్ అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ (నాని) ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పలువురు నాయకులు పాల్గొని భగత్‌సింగత్ వర్ధంతిని పురస్కరించుకుని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ బిసిసెల్ అధ్యక్షులు పెండం లక్ష్మినారాయణ (నాని)తో పాటు కాంగ్రెస్, బిజెపి పార్టీల అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పి.నర్సింహ్మారెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ పి.నర్సింగ్ రావుగౌడ్, మాజీ ఉపసర్పంచు శంకర్‌గౌడ్, ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షు లు ఎన్వై.అశోక్, పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

..శామీర్‌పేట గ్రామంలో కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి ఎండి అష్జల్‌ఖాన్ ఆధ్వర్యం లో భగత్‌సింగ్ వర్ధంతి కార్యక్రమం జరిగింది. భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్‌లో భగత్‌సింగ్ వర్ధంతి సందర్భంగా పి.లక్ష్మినారాయణ (నాని) ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన నాయకులు

భగత్‌సింగ్ పోరాటం స్ఫూర్తిదాయకం

-ఎఫ్‌సీఐ డైరెక్టర్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్

పెద్దశంకరంపేట, మార్చి23 ప్రభాతవార్త: దేశ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసిన మహానీయులు సుఖ్‌దేవ్, రాజ్‌గురు, భగత్‌సింగ్ అమరు లైన రోజు వారి బలిదానాలను స్మరించుకుంటూ వారి పోరాటాలను స్ఫూర్తి గా తీసుకొని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పునర్‌అంకితం కావాలని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం భగత్‌సింగ్ వర్ధంతి సందరర్భంగా పెద్దశంకరంపేటలోని భగత్‌సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమం లో చేనేత సహకార సంస్థ మాజీ చైర్మన్ మహంకాళి కృష్ణమూర్తి, సర్వేశ్వర్, అశోక్, సతీష్గౌడ్, అనిల్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేటలో ఘనంగా షహీద్ దివాస్

రామాయంపేట, మార్చి 23, ప్రభాతవార్త : పట్టణంలో గురువారం స్వాతంత్ర్య సమరయోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిన్ననాటినుండే దేశభక్తిని అణువణువునా నింపుకుని భారతదేశాన్ని తెల్లవాడి నుండి విముక్తి కలిగించడం కోసం 1931 మార్చి 23న జైల్లో ఉరి తీసారని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాములు నాయక్, రమావత్ అర్జున్‌సింగ్, దారం శంకర్, బాబు అసాది, అంకిత్, పవన్, చిన్నగౌడ్, శేఖర్, మధు, అజయ్ మరియు పట్టణ యువకులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

కొల్చారం, మార్చి23 ప్రభాతవార్త: మండల పరిధిలోని సంగాయిపేట గ్రామంలోని అంబేద్కర్ విగ్రహంవద్ద గురువారం టీఎమ్మార్పీఎస్ ఆధ్వర్యం లో ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎమ్మా ర్పీఎస్ కార్యదర్శి సుల్తానగారి కృష్ణ మాదిగ, మెదక్ జిల్లా అధ్యక్షులు బంగారిగళ్ల దుర్గయ్య మాదిగ, కొల్చారం మండల అధ్యక్షులు గంగరాములు మాదిగ, మండల ఉపాధ్యక్షులు మ్యాతరి ఏసు మాదిగ, మండల కార్యదర్శి పెద్దలింగన్నగారి రాజు మాదిగ, సంగాయిపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగన్నగారి ఆగంగౌడ్, టీఎమ్మార్పీఎస్ మండల నాయ కులు పెద్దలింగన్నగారి కిష్టయ్య మాదిగ, సుల్తాన్‌గారి దుర్గయ్య మాదిగ, జంగిటి యాదయ్య మాదిగ, చిన్నగారి నర్సింలు మాదగ పాల్గొన్నారు.

సులభమైన పరిష్కారాన్ని అందిస్తుంది

శామీర్‌పేట మార్చి23,ప్రభాతవార్త : సెన్‌హైజర్ నేడు ప్రొఫైల్ యుఎస్‌బి మైక్రోఫోన్‌ను విడుదల చేసింది ఇది కార్డియోయిడ్ కండెన్సర్ మైక్రోఫోన్, ఇది స్ట్రీమింగ్,పాడ్‌కాస్టింగ్ కోసం సులభమైన మరియు స్టైలిష్ పరిష్కా ర్‌ని అందిస్తుంది.ఇది స్ట్రీమర్‌లు,పాడ్‌క్యాస్టర్‌లు మరియు గేమర్‌లు తమ కంటెం ట్‌పై పూర్తిగా దృష్టి పెట్టేందుకు వీలు కల్పిస్తూ,ప్రొఫెషనల్ సౌండ్‌ను అన్ని ఫంక్షన్‌ల డైరెక్ట్ యాక్సెసబిలిటీతో మిళితం చేస్తుంది.నేటి నుంచి ప్రత్యేకంగా అమెజాన్,ఇన్‌లో గరిష్ఠ ధర అందుబాటులో ఉంచుతున్నట్లు వెల్లడించింది.

గౌడ సంఘం మెదక్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

మెదక్ అర్బన్, మార్చి 23 ప్రభాతవార్త: గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్య క్షులు, ఉమ్మడి జిల్లా ఇంచార్జి ప్రతాప్‌లింగంగౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ ఆధ్వర్యంలో మెదక్ పట్టణంలోని రేణుక ఎల్లమ్మ ఆలయంలో గురువారం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా దుర్గప్పగారి అశోక్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కృష్ణాగౌడ్, వెంకట్‌గౌడ్, రమణా గౌడ్, మల్లేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా నాగరాజుగౌడ్, కార్యదర్శులుగా భరత్‌గౌడ్, శేఖర్‌గౌడ్, గురుమూర్తిగౌడ్, కిషన్‌గౌడ్, అధికార ప్రతినిధిగా మల్లేశంగౌడ్, కృష్ణాగౌడ్, కోశాధికారిగా సత్యనారాయణగౌడ్, నారాయణ గౌడ్, ప్రచార కార్యదర్శిగా వెంకట్‌గౌడ్, రవిగౌడ్, గౌరవ సలహాదారులుగా ఆంజనేయులుగౌడ్, రామకృష్ణగౌడ్, పృథ్వీరాజుగౌడ్, కార్యవర్గ సభ్యులుగా భిక్షపతిగౌడ్, దుర్గంగౌడ్, సిద్ధిరాములుగౌడ్, మనోహర్‌గౌడ్‌లను ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం ఉపాధ్యక్షులు మల్లికార్జున్‌గౌడ్, ఆలయ అధ్యక్షులు కొండన్ సురేందర్‌గౌడ్, మాజీ అధ్య క్షులు ఆరేళ్ల జనార్ధన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు ధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మంచివి

పెద్దశంకరంపేట, మార్చి 23 ప్రభాతవార్త: చిరు ధాన్యాలు మనిషి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయని, చిరు ధాన్యాల వాడకం అలవాటు చేసుకోవాలని అంగన్వాడీ ఉపాధ్యాయిని సరళ అన్నారు. గురు వారం పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా పూలగల్లి అంగన్వాడీ కేంద్రంలో చిరుధాన్యాల వల్ల కలిగే లాభాలపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరు ధాన్యాలతో పోషక విలువలు అందుతాయని అన్నారు. చిరు ధాన్యాల వల్ల ఆరోగ్య సిరి కురుస్తుందని వెనుకటి తరం వారు చిరు ధాన్యాలు తినడం వల్ల ఎంతో ఆరోగ్యకరంగా ఉండేవారని ఆమె పేర్కొన్నారు. కొర్రలు, రాగు లు, సజ్జలు, పెసలు, శనిగలు, అరిసెలు, వరికలు తదితర చిరు ధాన్యాల్లో ఎన్నో పోషక విలువలు దాగి ఉన్నాయని, వాటిని వాడకం అలవాటు చేసుకోవాలన్నారు. వీటిలో పోషక విలువలు, పిండి పదార్థం, పాస్ఫరస్ ఉంటుందని, దీనివల్ల రోగనిరోధక శక్తి పెరిగి మనిషి ఆరోగ్యంగా ఉంటాడని అన్నారు. గర్భవతులు, బాలింతలు చిరు ధాన్యాల ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 23న ప్రారంభమై ఏప్రిల్ 20వ తేదీ వరకు కొనసాగు తుందని, దీంట్లో భాగంగా రోజుకు ఒక కార్యక్రమం అంగన్వాడీ కేంద్రంలో నిర్వహి స్తూ పిల్లల తల్లులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు.

నేడు శివ్వంపేట మండల పరిషత్ సమావేశం

శివ్వంపేట, మార్చి23 ప్రభాతవార్త: శివ్వంపేట మండల పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం ఈ నెల 24న ఉదయం 11.30 గంటల కు జరుగుతుందని ఇంచార్జి ఎంపీడీవో తిరుపతిరెడ్డి గురువారం ఒక ప్రకట నలో తెలిపారు. మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అధ్యక్షతన జరిగే కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండంలంలోని అన్ని గ్రామాలకు చెందిన ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని తిరుపతిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

అభివృద్ధికి అంకితమైన మద్దతును అందించనుంది

మేడ్చల్ మార్చి23,ప్రభాతవార్త : అమెజాన్ గ్లోబల్ సెల్లింగ్ ప్రొఫెల్ స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రొఫెల్ ఎస్3 మూడవ సీజన్‌ను ప్రారంభించినట్లు ప్రకటిం చింది.ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న వినియోగదారులను చేరుకునేందుకు అభివృద్ధి చెందుతున్న బ్రాండ్‌లు,స్టార్టప్‌లకు అంకితమైన మద్దతును అం దించేలా దీన్ని డిజైన్ చేశారు.ప్రొఫెల్ ఎస్3 అంతర్జాతీయ మార్కెట్‌లలో 50 డి2సీ స్టార్టప్‌లను ప్రారంభించేందుకు మద్దతు ఇవ్వడంతో పాటు దేశం నుంచి గ్లోబల్ బ్రాండ్‌లను సృష్టిస్తుంది.ప్రోగ్రామ్ పాల్గొనే వారికి ఏడబ్ల్యూ ఎస్ యాక్టివేట్ క్రెడిట్‌లు,యాడ్స్ క్రెడిట్‌లతో పాటు లాజిస్టిక్స్ మరియు ఖాతా మేనేజ్‌మెంట్ సపోర్ట్‌తో సహా 1.5 మిలియన్ల కన్నా ఎక్కువ విలు వైన మొత్తం రివార్డ్‌లను గెలుచుకునే అవకాశాన్ని అందిస్తుంది.

అవార్డుల ప్రధానం చేసిన మంత్రి మల్లారెడ్డి

కీసర మండల పరిషత్‌లో అవార్డులను సర్పంచులకు అందజేసి సన్మానించిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి, తదితరులు

కీసర, మార్చి 23, ప్రభాతవార్త

కీసర మండల పరిషత్ కార్యాలయంలో ధీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయ త్ సతత్ వికాస్ పురస్కార్ అవార్డు మండల స్థాయిలో నేషనల్ పంచాయతీ అవార్డులను మంత్రి మల్లారెడ్డి అందజేసి ప్రజాప్రతినిధులను, అధికారులను సన్మానించారు. గురువారం కీసర మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయిలో గ్రామపంచాయతీల వారికి అవార్డులు,ప్రశంసా పత్రాల ప్రధానం కార్యక్రమం జరిగింది. ఉత్తమ గ్రామపంచాయతీల సర్పంచులను, కార్యదర్శు లను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీసీతారామ, లక్ష్మణ విగ్రహాల ప్రతిష్ట పూజలు

కీసరలో శ్రీసీతారామ, లక్ష్మణ విగ్రహాల ప్రతిష్ట పూజలు జరిగిన దృశ్యం

కీసర, మార్చి 23, ప్రభాతవార్త

కీసరలో పున నిర్మించిన శ్రీసీతారామలక్ష్మణ ఆలయంలో విగ్రహాల ప్రతిష్ట సందర్భంగా గురువారం రెండవ రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు. కీసరలో జరిగిన ఈ పూజా కార్యక్రమంలో ఆలయ చైర్మన్ నాయకపు వెంకటే శ, గ్రామ సర్పంచు మాధురి, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. విగ్రహాల ప్రతిష్ట సంద ర్భంగ యజ్ఞహోమం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆ తరువాత అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.దీనిలో భక్తులు, పలువురు ప్రజాప్ర తినిదులు, నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా కార్యదర్శిగా గుండన్నగారి వెంకట్‌రెడ్డి నియామకం

-గ్రామ స్థాయిలో పార్టీ పటిష్టతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

-బిజెపి జిల్లా అధ్యక్షుడు బోక్క నర్సింహారెడ్డి సూచన

సిఎం సహాయనిధి పేదలకు వరం

తలకొండపల్లి మార్చి23,(ప్రభాతవార్త) :
సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం తలకొండ పల్లి మండలం చంద్రధన గ్రామానికి చెందిన శ్రావణికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సహకారంతో మంజూరై 15వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కును శ్రావణికి శ్రీనివాస్ యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరూ సిఎం సహాయనిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సుధాకర్ రెడ్డి,జడ్పి కో ఆప్షన్ సభ్యులు మూజీబుర్ రహేమాన్,ముక్తాల జంగయ్య,కటికల మల్లేష్,బక్కి వెంకటేష్ ,బాలరాజ్,కటికల శేఖర్,యాదయ్య,విజయ్ కుమార్ రెడ్డి, అశోక్,రాజు,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

తలకొండపల్లి మార్చి23,(ప్రభాతవార్త) : తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన తుల్ల రాములు గౌడ్ మరణించడంతో విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబానికి 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు జోగు రమేష్,నాయకులు చెవిటి విజయ్,బూరిగళ్ల నరసింహ,జైహింద్,సుధాకర్ రెడ్డి,మేస్త్రీ పెంటయ్య,చెల్లంపల్లి రాములు గౌడ్,జంగయ్య గౌడ్,ఉప్పర మోని యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

తలకొండపల్లి గ్రామంలో : తలకొండపల్లి గ్రామానికి చెందిన ఈసారి రాములు మరణించడంతో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు శానమోని పాండు ఈసారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఈసారి శ్రీకాంత్ ,బిజెవైఎం ఉపాధ్యక్షుడు పుట్ట నాగరాజు,బిజెవైఎం ప్రధాన కార్యదర్శి ఈసారి బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో బాధపడుతున్న డ్రైవర్ శ్రీనుకు ఆర్థిక సహాయం

తలకొండపల్లి మార్చి23,(ప్రభాతవార్త) :
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు గుంత శ్రీను గత సంవత్సరం కాలంగా అనారోగ్య సమస్యతో బాధపడుతున్నాడు.ఈ విషయం తెలుసుకున్న వెల్జాల్ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు ప్రతి సంవత్సరం లాగే ఉగాది పండుగ మరుసటి రోజు సమావేశం ఏర్పాటు చేసుకున్నారు.సమావేశంలో గుంత శ్రీను ఆరోగ్య సమస్య విషయం తెలుసుకొని గుంత శ్రీను అనారోగ్య సమస్య దృష్ట్యా డ్రైవర్స్ యూనియన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేయాలని తీర్మానం చేసుకున్నారు.దీంతో గురువారం శ్రీనుకి 10వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా యూని యన్ సభ్యులు మాట్లాడుతూ...వెల్జాల్ డ్రైవర్స్ యూనియన్‌లో 65 స భ్యులుగా ఉన్నారని ప్రతి సభ్యులు కొంత మొత్తం డబ్బులు జమ చేసి జమ అయిన డబ్బులు యూనియన్ సభ్యులు అవసర కోసం కాని అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక సహాయం అందజేయడం జరుగు తుందని అన్నారు.కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

వెంకట్రావుపేట గ్రామంలో సిసి రోడ్డు పనులు ప్రారంభం

తలకొండపల్లి మార్చి23,(ప్రభాతవార్త) :
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకట్రావు పేట గ్రామంలో కమటం నర్సమ్మ ఇంటి నుండి కళ్యాణ్కర్ కాలజీ ఇంటి వరకు సిసి రోడ్డు నిర్మించే సిసి రోడ్డు పనులకు సర్పంచ్ కెంచ హైమావతి పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...శ్రీనివాస్ యాదవ్ సహకారంతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుండి ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కెంచ హైమావతి రమేష్,వార్డు మెంబర్స్ విష్ణు ,పాండు రంగయ్య,లక్ష్మమ్మ,టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు రాజు,ఎస్ఎంసి చైర్మన్ రమేష్ ,నాయకులు ఇమిడి మహేష్ పోలే ఎల్లయ్య,ఈదన్న, వెంకటయ్య, బాల కృష్ణయ్య,బక్కయ్య,తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం

-ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 23,(ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెడుతున్న పథకాలు దేశానికే ఆదర్శమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ఆత్మియ సమ్మెళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సందేశాన్ని ఎమ్మెల్యే చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక నూతన పథకాలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన పథకాలు దేశంలో ఎక్కడ లేవని ఆయన పెర్కొన్నారు. రాష్ట్ర నుంచి కేంద్రానికి కడుతున్న టాక్సులు ఎక్కువ వారు రాష్ట్రానికి ఇస్తున్న నిధులు తక్కువగ ఉన్నాయని ఆయన తెలిపారు. రాష్ట్రంలో రైతులు,పేద ప్రజల అభ్యున్నతి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, జడ్పిటిసి బంగారు స్వరూపరాములు, పిఎసిఎస్ చైర్మన్ ధామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు హాఫీజ్, శ్రీధర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

వివిధ గ్రామపంచాయతీలకు అవార్డులు ప్రధానం

-రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి
-మండల స్థాయిలో గ్రామ పంచాయతీల సర్పంచులకు, కార్యదర్శులకు,సిబ్బందికి ప్రశంస పత్రాల పంపిణీ
-నాలుగు గ్రంధాలయాలకు నిధులు మంజూరు

శామీర్‌పేట, మార్చి 23, ప్రభాతవార్త
ధీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కార్ కింద మండల స్థాయిలో వివిధ గ్రామపంచాయతీలకు (సర్పంచులకు) అవార్డులను, ప్రశంస పత్రాలను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి అందజేశారు. గురువారం మధ్యాహ్నం శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయం హాల్‌లో మండల స్థాయిలో నేషనల్ పంచాయతీ అవార్డు పురస్కార్ కింద వివిధ గ్రామపంచాయతీలను వివిధ రంగాల్లో ఉత్తమ పంచాయతీలు ఎంపికైనందున ఆయా గ్రామాల సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శులకు అవార్డులను,ప్రశంసపత్రాలను మంత్రి విచ్చేసి అందజేశారు. శామీర్‌పేట మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలకు మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వివిధ రంగాల్లో 1నుంచి 9టీమ్స్ వారు గుర్తించిన విధంగ వేరువేరుగా అవార్డులు,ప్రశంసపత్రాలను మంత్రి చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ గ్రామపంచాయతీలుగా రాణించిన సర్పంచులను,పంచాయతీ కార్యదర్శులను, ఉపసర్పంచు, వార్డుసభ్యులను, సిబ్బందిని మంత్రి మల్లారెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు. ప్రతి గ్రామపంచాయతీకి అవార్డులు,ప్రశంసపత్రాలు వివిధ రంగాలలో దక్కటం విశేషంగ చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లు బాయిబాబు, మండల జడ్పిటిసి ఎం.అనితలాలయ్య, వైస్ఎంపిపి సుజాత, ఎంపిడిఓ జి.వాణి, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, జిల్లా గ్రంధాల య సంస్థ చైర్మన్ డి.దయాకర్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ భాస్కర్‌యాదవ్, వైస్‌చై ర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక సర్పంచు వి.బాలమణి, స్థానిక ఎంపిటిసి డి.సాయి బాబుతో పాటు పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు,మండల బిఆర్ఎస్

.శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల సర్పంచులకు బెస్ట్ అవార్డులను,ప్రశంసపత్రాలను అందజేసిన రాష్ట్ర మంత్రి సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు,జడ్పీటిసి ఎం.అనితాలయ్య,పాల్గొన్న ప్రజాప్రతినిధులు,అధికారులు,నాయకులు,తదితరులు

అధ్యక్షులు వి.సుదర్శన్, పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, మండల స్థాయి, గ్రామాల అధికారులు,గ్రామపంచాయతీల కంప్యూటర్ ఆపరేటర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.. నాలుగు గ్రంధాలయాలకు కోటి91లక్షల60వేల రూపాయలు మంజూరు
..మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దర్గ దయాకర్‌రెడ్డి

శామీర్‌పేట గ్రామంలోని గ్రంధాలయంకు, అలియాబాద్‌లోని గ్రంధాలయంకు నిధులు మంజూరు చేసినట్లు మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం శామీర్‌పేట మండలానికి విచ్చేసిన సంద ర్భంగ ఆయన వివరించారు.శామీర్‌పేట బ్రాంచ్ గ్రంధాలయంకు అదనపు పను ల కోసం 27లక్షలు, అలియాబాద్ గ్రామ గ్రంధాలయంకు కొత్త భవనం నిర్మా ణం కోసం 61లక్షలు, ఘట్‌కేసర్ బ్రాంచ్ గ్రంధాలయంకు అదనపు పనుల కో సం 36లక్షలు, జిల్లా కేంద్ర గ్రంధాలయం మేడ్చల్‌కు అదనపు పనుల కో సం 67.60లక్షలు నిధులు మంజూరు చేయటం జరిగిందని ఆయన తెలిపారు.

గ్రామాలాభివృద్ధికి సర్పంచ్‌లు సమన్వయంతో కృషి చేయాలి

మెమోంటోలను అందజేస్తున్న ఎంపీపీ

శంకర్‌పల్లి, మార్చి 23, ప్రభాతవార్త :
గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్య దర్శులు సమన్వయంతో కృషి చేయాలని శంకర్‌పల్లి ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి తెలి పారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడు తూ.... గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి తోడ్పాడుతుందన్నారు. కాగా మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించిన గ్రామపంచాయతీ సర్పంచులకు, కార్యద ర్శులకు ప్రశంసా పత్రాలతో పాటు, మెమోంటోలను అందించారు. మండలం లోని జన్వాడ, మీర్జాగూడ, దొంతన్‌పల్లి, మహారాజ్‌పేట్, గోపులారం, పొద్ద టూర్, టంగటూర్, పిల్లిగుండ్ల, కొండకల్, మోకిల, మాసానిగూడ, ఏర్వగూడ, పర్వేద, చందిప్పా, గాజులగూడ, శేరిగూడ, లక్ష్మారెడ్డిగూడ, మహాలింగాపురం, రావులపల్లి గ్రామపంచాయతీలకు మెమోంటోలు, ప్రశంసా పత్రాలను ఆయా గ్రామాల సర్పంచులకు అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో వెంకయ్య, జడ్పీటీసీ గోవిందమ్మగోపాల్‌రెడ్డి, ఈవోఆర్డీ గీత, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, మీర్జగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్, జిల్లా సర్పంచుల సంఘం ఉపా ధ్యక్షులు గోపులారం సర్పంచ్ పొడవు శ్రీనివాస్, గ్రామాల సర్పంచులు, ఎంపీ టీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ప్రగతి నివేదన యాత్ర ముగింపు సభను విజయవంతం చేయాలి

యాచారం, మార్చి 23 ప్రభాతవార్త
బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి చేపట్టి న ప్రగతి నివేదన యాత్ర ముగింపు సభ ఈ నెల 25న పెద్దఅంబర్‌పేట ఔటర్ రింగ్ రోడ్డు సర్కిల్‌లో నిర్వహిస్తున్నందున ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల బిఆర్ ఎస్ ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలం నుండి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మంత్రి కెటిఆర్ హాజరవుతున్నట్లు తెలిపా రు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కర్నాటి రమేష్ గౌడ్, పాశ్చ భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పిఏసిఎస్ చైర్మన్

ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

తోటి రాజేందర్‌రెడ్డి, జగదీష్‌నాయక్, మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్, తలారి మల్లేష్, శంకర్‌నాయక్, కల్లూరి శివ, మస్కు రమేష్, పోలే శివ, రవి, మండలి గోపాల్, దానయ్య, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

8వ వార్డులో కంటి వెలుగు కార్యక్రమం

కీసర మార్చి23,(ప్రభాతవార్త) : కంటి వెలుగు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.గురువారం దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 8వ. వార్డులోని ఇందిరమ్మ కాలనీ,ఎల్ఎన్ఆర్ కాలనీ గేట్ వద్ద ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక కౌన్సిలర్ సంపన్ బోల్ స్వప్నతో కలిసి చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... .కంటి వెలుగు ఎంతో మంది కళ్లలో వెలుగులు నింపుతుందని ప్రతి ఒక్కరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మాదిరెడ్డి,నరేందర్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ ఎ.స్వాతి,బిఆర్ఎస్ నాయకులు సంపన్ బోల్ హరిగౌడ్,కాలనీ వాసులు,డాక్టర్లు,పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టపనకు ఎమ్మెల్యే భూమి పూజ

కొడంగల్‌లో శివాజీ విగ్రహ ప్రతిష్టాపన భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త
కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టా పనకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి భూమి పూజ చేశారు.గురువారం పట్టణం లోని శివాజీ చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న శివాజీ విగ్రహ అవిష్కరణకు ఆయన భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కొడంగల్ యువకుల వినతి మేరకు యువతకు ఆదర్శనీయుడైన శివాజీ విగ్రహాన్ని త్వరలో నే అవిష్కరణ చేయించనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.కార్యక్రమంలో మున్సి పల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్,బొంరాస్‌పేట్ పీఏసీఎస్ అద్యక్షులు విష్ణువ ర్ధన్‌రెడ్డి,పర్సాపూర్ సర్పంచ్ సయ్యద్ అంజద్,బీఆర్ఎస్ అధికార ప్రతినిధి రెడ్డి శ్రీనివాస్,నాయకులు బాకారం అరుణ్‌కుమార్‌లతో పాటు పట్టణ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతి

కొడంగల్,మార్చి 23ప్రభాతవార్త :
కొడంగల్ పట్టణంలో సీపీఐపార్టీ అద్వర్యంలో భగత్‌సింగ్,రాజ్‌గురు,సుఖదేవుల వర్ధంతి.అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.గురువారం పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల లు వేసి ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఇందనూర్ బషీర్ మాట్లాడుతు నా జీవితం కన్నా దేశం గొప్పదని జవాబిచ్చిన మహనీయుడు భగత్‌సింగ్ అని స్వాతంత్రం కోసం పోరాడిన మహాగొప్ప వ్యక్తి అంటూ ఆయన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నియోజకవర్గ అద్యక్షులు ఎండీ.ముస్తాఫా,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎండీ.రహీం,నియోజకవర్గ కార్యదర్శి ఎండీ.మహిమూద్,డీహెచ్‌పీఎస్ జిల్లా అద్యక్షులు మూతుల రాజు సీపీఐ మండల బాధ్యులు శ్యాంసుందర్,నీటూర్ సర్పంచ్ సున్న పు వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛత అవార్డు దరఖాస్తుల సేకరణపై అవగాహన

స్వచ్ఛత అవార్డుల పోస్టర్‌ను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి

మేడ్చల్, మార్చి 23. ప్రభాతవార్త ఃి
ఉమెన్ ఐకాన్ లీడింగ్ స్వచ్ఛత 2023 అవార్డుల ఎంపిక కోసం మేడ్చల్ మున్సిపాలిటి పరిధిలో స్వచ్ఛత కార్యక్రమాల అమలుకు, పారిశుధ్యం, ఘన వ్యర్థాల నిర్వహణలో ప్రతిభ చూపిన మహిళల నుంచి ధరఖాస్తులను సేకరించేందుకు గాను మేడ్చల్ మున్సిపల్ కార్యాలయంలో మెప్మా ఆర్సీ ల కు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మేడ్చల్ మున్సిపల్ చైర్మన్ దీపిక నర్సింహారెడ్డి, కమిషనర్ రాములు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మెప్మా ఆర్సీలకు వ్యక్తిగత స్వయం సహాయక, చిన్న తరహా సామాజిక మరుగుదొడ్ల నిర్వహణ, సెప్టిక్ ట్యాంక్‌ల శుభ్రత, వ్యర్థాల శుద్ధికరణ, చెత్త సేకరణ, చెత్తతో కళాకృతుల తయారి, తడి చెత్త వినియో గం తదితర విభాగాల్లో పాల్గొనె మహిళల నుంచి దరఖాస్తులు స్వీకరిం చాలని తెలియజేశారు. ఈ సందర్భంగా అవార్డుల పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్విరాల్‌మెంటల్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తి పన్నును వారం రోజుల్లో వసూల్ చేయాలి

-అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :
ఆస్తి పన్నును వారం రోజుల్లోపు వసూలు చేయాలని అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మున్సిపల్ అధికారులను ఆదేశించారు.గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్లు ఇతర ఇబ్బందితో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ....మున్సిపాలిటీలలో పేరుకుపోయిన ఆస్తి పన్నులను సిబ్బంది వసూ ల్ చేయడంలో నిర్లక్ష్యంలో వహించడం సరికాదని ఆయన అన్నారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వంద శాతం ఆస్తి పన్నులు వసూలు చేయాలని ఆయన ఆదేశించారు.మున్సిపాలిటీలలో నర్సరీలు,పట్టణ ప్రగతి వనాలను నిర్వహణలో భాగంగా ఎలాంటి అలసత్వం వహించకూడదని ఆయన సూచించారు.ఇప్పటికే జిల్లాలో మంజూరైన వెజ్ అండ్ నాన్ వేజ్ సమీకృత మార్కెట్ సముదాయాలు అదేవిధంగా వైకుంఠధామాల పనుల ను చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.జిల్లాలో పట్టణ ప్రగతి కింద చేపట్టిన పనులను మున్సిపల్ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వారం రోజుల్లో జిల్లాను సందర్శించి పర్యవేక్షించనున్నట్లు అదన పు కలెక్టర్ తెలిపారు.పరిగి మున్సిపల్ కేంద్రంలో జాతీయ రహదారిలో వీధి దీపాలు లేనందున ప్రజలు ఎంతో ఇబ్బందిగా గురవుతున్నారన్న విష యాన్ని మున్సిపల్ కమిషనర్ అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,దీనిపై స్పందించి సాయంత్రం లోగా వీధి దీపాలు పనిచేసేలా చర్యలు తీసుకో వాలని జాతీయ రహదారుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో వికారాబాద్,పరిగి ,కొడంగల్ మున్సిపల్ కమిషనర్లు శరత్‌చంద్ర,శ్రీనివాసన్,పి.ప్రవీణ్ కుమార్,ఏఈ ,డిఈలతో పాటు సంబం ధిత అధికారులు పాల్గొన్నారు.

కొలతల ప్రకారం పనులు చేయాలి

మాస్టర్‌ను చదివి వినిపిస్తున్న టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కుమార్

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 23,(ప్రభాతవార్త): ఉపాధి హామీలో పని చేస్తున్న కూలీలు కొలతల ప్రకారం పనులు చేయాలని టెక్నికల్ అసిస్టేంట్ వినోద్‌కు మార్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట గ్రామంలో ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలం ప్రారంభం అవుతున్నందున కూలీలు ఉదయం సమయంలో పనులు చేయాలని ఆయన సూచించారు. ప్రతి రోజు మాస్టర్‌లో హజరు వేసుకోవాలని తెలిపారు. కూలీలు ప్రతి రోజు హాజరు వేసుకుని కొలతల ప్రకారం పనులు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టేంట్ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

మదన్ మోహన్‌పై ఫిర్యాదు

జిల్లెడు చౌదరిగూడ, మార్చి 23,(ప్రభాతవార్త):
కేశంపేట మండలం ఎక్లాస్‌ఖాన్‌పేట్‌కు చెందిన మధన్‌మోహన్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌పై విమర్శలు చేశారని జిల్లెడు చౌదరిగూడ మండల బీఆర్ ఎస్ యూత్ నాయకులు గురువారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పుడు ప్రచారాలు చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.. ఈ కార్యక్రమంలో చంద్రబాబు, ఇబ్రహీం, గణేష్, మహేష్, పాల్గొన్నారు.

రైతులు ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలి

రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న వరి శాస్త్రవేత్తలు

షాబాద్, మార్చి 23, ప్రభాతవార్త :
రైతులు ఆధునిక వ్యవసాయంపై అవగాహన పెంచుకోవాలని రాజేంద్రనగర్ పరిశోధన వరి శాస్త్రవేత్తలు వెంకయ్య, జేసుదాస్, గోపినాథ్ తెలిపారు. గురు వారం మండల పరిధిలోని బొబ్బిలిగామ, ముద్దెంగూ గ్రామంలో సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యోమిక్ డ్రోన్ కంపెనీ వారిచే వివిధ పంటలపై డ్రోన్ ద్వారా మందులు పిచికారి చేసే విధానాన్ని ప్రదర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామంలో సాగు చేస్తున్న వరి వంగడం డీఆర్ఆర్ 48సాగులో తీసుకోవాల్సిన చర్యలు, నేల సంరక్షణ, ఎరువుల యాజమాన్య పద్ధతులపై రైతులకు క్షుప్తంగా వివరించారు. ఈకార్యక్రమంలో స్ఫూర్తి ఫౌండే షన్ మేనేజర్ రత్నాకర్, సర్పంచులు కుర్వ జయమ్మసుదర్శన్, దండు అర్చన సుధాకర్‌రెడ్డి, రైతులు యాదవరెడ్డి, కూర వెంకటయ్య, చంద్రబాబు, మాధ వరెడ్డి, రాంరెడ్డి, చెన్నయ్య, భూషయ్య, రాజు, లింగం, నర్సింహ్మా, శేఖర య్య, పాండు తదితరులు ఉన్నారు.

కొండ పోచమ్మ విగ్రహా ప్రతిష్ఠాపన

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

శంకర్‌పల్లి, మార్చి 23, ప్రభాతవార్త :
శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని బుల్కపురం వార్డులో కొండ పోచమ్మ విగ్రహా ప్రతిష్ాపన, ఊరేగింపు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. భక్తులు ఉద యం నుంచి ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కృష్ణ, బాల్‌రాజ్, ప్ర శాంత్,సంతోష్, శ్రీనివాస్,శివ, నర్సింలు, రవి, మల్లేష్ తదితరులు ఉన్నారు.

నేషనల్ పంచాయతీ అవార్డులో సత్తా చాటిన షాబాద్ మండలం



సర్పంచ్, ఎంపీటీసీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే

షాబాద్, మార్చి 23, ప్రభాతవార్త :
షాబాద్ మండలంలోని 27 గ్రామపంచాయతీలు మద్దూర్, కుర్వగూడ, బో డంపహాడ్, చందన్‌వెల్లి, పోతుగల్, హైతాబాద్, సర్దార్‌నగర్, మక్తగూడ, పొ లారం, కుమ్మరిగూడ, తిమ్మారెడ్డిగూడ, బొబ్బిలిగామ, ముద్దెంగూడ, కక్కు లూర్, షాబాద్, అప్పారెడ్డిగూడ, దామర్లపల్లి గ్రామాలు 9విభాగాల్లో అభివృద్ధి కనబర్చిన అన్ని గ్రామాల కంటే ముందంజలో ఉందని దీన్ దయాల్ ఉపా ధ్యాయ పంచాయతీ వికాస్ పురస్కారాలు అందించారు. గురువారం షాబాద్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, మండల స్థాయి అధికా రులను ఎమ్మెల్యే కాలె యాదయ్య, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డి, వ

ఎంపిటిసి శంకర్ అకాల మరణం బాధాకరం

-ఎమ్మెల్యే మహేష్ రెడ్డి

చౌడపూర్ మార్చి23,ప్రభాతవార్త :

మండల కేంద్రం చౌడపూర్‌కి చెందిన ఎంపిటిసి శంకర్ అనారోగ్యం బారినపడి అకాల మరణం చెందాడం బాధకరం అని కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి భరోసా కల్పించారు. గురువారం చౌడపూర్‌లోని శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించి కుటుంబ సభ్యులు ధైర్యం చెప్పారు.తక్షణ సహాయంగా పదిలే రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఎమ్మెల్యేతో పాటు కె.రాజు,సుధాకర్ రెడ్డి, నాగరాజు,నరసింహ,నర్సింలు,యాదయ్య,మోబిన్,బీఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.

దళితుల దేవాలయ బహిష్కరణ హేయమైన చర్య

- అగ్రకుల అహంకార సర్పంచ్‌ను భర్తరఫ్ చేయాలి

-ఉమ్మడి మండలాల ఎమార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్

నందిగామ మార్చి23,ప్రభాతవార్త : వికారాబాదు జిల్లాలో కేరేళ్ల గ్రామంలో ఉగాది పర్వదినం రోజున దళితుల దేవాలయ బహిష్కరణ అత్యంత హేయమైన చర్య అని ఉమ్మడి కొత్తూరు,నందిగామ మండలాల ఎమ్మార్పిఎస్ ఇంచార్జీ పెంటనోళ్ల రవి కుమార్ జరిగిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పండగ రోజున దళితులను గుడి బహిష్కరణ చేసిన అగ్రకుల సర్పంచ్ నర్సింహా రెడ్డిని బర్తరఫ్ చేసి కఠినంగా శిక్షించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కుల దురహంకారంతో సర్పంచ్ వ్యవహరించి దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశాడని మండిపడ్డారు.ఇలాంటి సంఘటనలు పునారావృత్తం కాకుండా చర్యలు తీసుకోవాలని ,లేని యేడ ల ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

ఫీపుల్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు.

తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :

తాండూరు పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్‌ను ప్రారంభించారు. గురువారం తాండూరు మండ పరిధిలోని గౌతాపూర్, చెంగోల్, గోపన్‌పల్లి గ్రామాలలో ప్రత్యేక క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతాపూర్ ఎస్ఐ విమల, సర్పంచ్ రాజప్ప, కళాశాల కరస్పాండెంట్ ఉత్తంచంద్, ప్రిన్సిపాల్ సత్యానంద్ ప్రోగ్రామ్ అఫీసర్‌లు రవీందర్‌రెడ్డి, స్వాతి, మంజుల తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు గ్రామాలలో చేపట్టే వివిధ సేవాకార్యక్రమాలు వివరించారు. విద్యార్థులు 7 రోజుల పాటు ఆయా గ్రామాలలో ప్రజల దగ్గరే ఉంటూ వేసవిలో సంభవించే వడదెబ్బ, నీటి ప్రాముఖ్యత, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంజిలప్ప, వీరన్న, ప్రశాంత్‌కుమార్, మంజులబాయి, నాగేశ్వరచారి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నంది పురస్కారానికి ఎంపికైన విజయ్‌కుమార్ స్వామి

తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :

హైదరాబాద్ కళా నిలయం వారు నిర్వహిస్తున్న నంది పురాస్కారానికి తాండూరుకు చెందిన మఠం విజయ్‌కుమార్ స్వామి ఎంపికయ్యారు. శ్రీ కాళికాదేవి దేవాలయ అర్చకులుగా గత రెండు దశాబ్దాలుగా పురోహితం, వాస్తు, జ్యోతిష్యంలో భక్తులకు సేవలు అందిస్తున్న పురోహితులు విజయ్ కుమార్‌ను నంది పురస్కారానికి ఎంపిక చేశారు. గతంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అర్చక అవార్డును అందించింది. పురోహిత రత్న, వైదిక బ్రహ్మ, ప్రతిస్థాపన చార్య తదితర ఎన్నో పురస్కారాలను అందుకున్నారు. అంతేకాకుండా గత కొన్ని రోజుల క్రితం వైదిక ధర్మాచరణ విభూషణ రత్నను అందుకున్నారు. ఈ నెల 26న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్ర భవన్‌లో జ్యోతిష్య భాస్కరతో పాటు నంది అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా పురోహిత సంఘం నాయకులు, వివిద సంఘాల ప్రతినిధులు విజయ్‌కుమార్‌కు అభినందనలు తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలి

-సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్

వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

పెద్దేముల్, మార్చి 23, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం చేయాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలో జనచైతన్య వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 24 నుంచి 29 వరకు నిర్వహిస్తున్న జన చైతన్య బస్సు యాత్రను జయప్రదం చేయాలని అన్నారు. అంతే గాకుండా వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ నెల 26న మధ్యాహ్నం 12-00 గంటలకు నిర్వహించే జన చైతన్య యాత్రను విజయవంతం చేయాలని అన్నారు. ఇట్టి యాత్రకు గ్రామ సేవకులు,అంగన్‌వాడి టీచర్స్, ఆశావర్కర్లు, పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, లింగేష్, రాజు, నాగప్ప, మైబు, వెంకటయ్య, బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులకు హెల్త్‌కిట్ల పంపిణీ

కొత్తూర్, మార్చి 23, ప్రభాతవార్త : కొత్తూర్ మున్సిపాలిటీ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గురువారం హెల్త్ కిట్లను మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ... .ప్రతి కిట్‌లో ఉద్యోగులకు ఉపయోగపడే మాస్కులు, శానిటైజర్లు, సబ్బులు, బూట్లు, రెయిన్ కోట్లు మొదలైన 11రకాల వస్తువులు ఉన్నట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్యదేవేందర్‌యాదవ్ తెలిపారు. ఈకార్యక్రమంలో కమిషనరేట్ వీరేందర్, వైస్ చైర్మెన్ డోలి రవీందర్, కౌన్సిలర్ చంద్రకళరాజేందర్‌గౌడ్, బ్యాగరి ప్రసన్నలతయాదవయ్య, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దాసరి నర్సింహా, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు మాస్కులు, శానిటైజర్లు అందజేస్తున్న చైర్‌పర్సన్

అభివృద్ధిపై అశ్రద్ధ చేయరాదు

-గ్రామాభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు

-ఎమ్మెల్యే అనంద్

మర్పల్లి మార్చి 23 ప్రభాతవార్త :

అభివృద్ధిపై అశ్రద్ధ చేయరాదని నిదులు మంజురి జరుగుతున్న పారిశుధ్యం పనులు ఎందుకుచేయడం లేదని అధికారులు ప్రజాప్రతినిధులు అభివృద్ధిపై దృష్టి సారించాలని వికారాబాద్ ఎమ్మెల్యే డా.మెతుకుఆనంద్ అన్నారు. మర్పల్లి మండల కేంద్రంలో గురువారం నాడు మీతోనేను కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 6గంటలకుగ్రామానికి చేరుకొని అధికారులు ప్రజా ప్రతినిదులతో కలసి గ్రామంలో వీదులన్ని పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటిసమస్య అధికంగా ఉందని పారిశుద్యం సక్రమంగాలేదు విద్యుత్ సమస్యలు ఉండడంతో సంబందిత అధికారులతో చర్చించారు. మౌలిక వసతులు నీరు మురుగుకాల్వలు పారిశుద్యం పలు సమస్యలను అడిగి తెలుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మర్పల్లిలో పారిశుధ్యం పనులు అద్వానంగా మారాయని పంచాయితి అభివృద్ది నెలకు 7 లక్షల రూపాయలు వస్తున్న పనులు ఎందుకు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. పారిశుద్య పనులు పెంటకుప్పలు పాడుబడిన ఇండ్లను వారం రోజుల్లో తొలగించాలని లేని పక్షంలో తగు చర్యలు తప్పవన్నారు. నిదులున్న ఇంతటి నిర్లక్షం తగదన్నారు గ్రామంలో నీటి సమస్య అధికంగా ఉందని వెంటనే కొత్త పైపులైన్ వేసి నీటి సమస్యను పరిష్కరించాలన్నారు. విద్యుత్ లూజు వైరును సరిచేయాలని ఇనుప స్తంభాలను తొలగించాలని ఏఈని ఆదేశించారు. ఇటీవల కురిసిన వడగంళ్ల వానకు పంటలు నష్టం జరిగిందని వ్యవసాయ శాఖ,ఆర్టీకల్‌చర్ అధికారులు పంట నష్టాన్ని అంచనవేయలరి కోరారు. 86 ఎకరాల్లో జన్న మొక్కజోన్న పంటలు 90ఎకరాల్లో పండ్లు కురగాయలు నష్ట పోయినట్లు అధికారులు తెలిపారు ప్రజా సంక్షేమం కోసం కెసిఆర్ సలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు రైతుబంధు రైతు బీమ వంటి పథకాలతో రైతులకు ఆత్మవిశ్వాసం కలిపించారని అన్నారు. గ్రామాల అభివృద్ధి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పని చేసె ప్రభుత్వమన్నారు.ప్రజల మేలు కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుంటే బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచి సామాన్యుడి నడ్డివిరుస్తున్నారని ఆయన అన్నారు ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించెందుకు అధికారులతో కలసి గ్రామాల్లో పర్యటింస్తు సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. మర్పల్లి అభివృద్దికి 30 లక్ష రూపాలు మంజూరి ఇస్తున్నమనివాటితో అభివృద్ది పనులు చేపట్టాలని తెలిపారు జడ్పిటీసి మధుకర్ మాట్లాడుతూ గ్రామంలోని ఆర్ఆడ్‌బీ రోడ్డు అధ్వానంగా మారిందని రోడ్డు మంజూరికి కృషి చేయాలని బస్టాండ్ నిర్మాణం పార్కైషన్ రోడ్లు మంజూరి ఇవ్వాలని మర్పల్లికి బస్సులు నడుపాలని ఆయన కోరారు. ఈసమావేశంలో మండల ఉపాద్యక్షులు మొహన్‌రెడ్డి ఎంపిటీసి వివిద శాఖల అధికారులు నాయకులు ప్రభాకర్‌గుప్త నాయబ్‌గౌడ్ కలిమొదిన్ శ్రీకాంత్‌రెడ్డి మదు గఫర్ రాచన్న తదితరులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.ఆనంద్

సిసి రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

జిల్లాలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో అన్ని గ్రామ పంచాయతీలకు మంజూరైన సిసి రోడ్ల నిర్మాణ పనులను ఈనెల 25లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం సిసి రోడ్ల నిర్మాణ,ఎఫ్‌టిఓ అప్లోడ్ పనులపై పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...అన్ని గ్రామాలలో ఈ నెల 15వరకు పూర్తి కావాల్సిన పనులు ఇంకా కొన్ని అసంపూర్తిగా ఉన్నాయని మంజూరైన పనులన్ని ఈనెల 25లోపు 100శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.గ్రామీణ ప్రాంతాలలో సిసి రోడ్ల నిర్మాణ కొరకు జిల్లాకు ఎన్ఆర్ఈజిఎస్ కింద మంజూరైన 60 కోట్ల రూపాయలను పూర్తిగా సద్వినియోగం చేసుకొని సిసి రోడ్ల నిర్మాణంతో పాటు ,ఎఫ్‌టిఓలను వెంటనే అప్లోడ్ చేయాలన్నారు.సమయం తక్కువగా ఉన్నందున అధికారులందరూ గట్టిగా పని చేసి ఒక్క రూపాయి కూడా వృధా కాకుండా నిధులను చదివిన విషయాలను సూచించారు.కొన్ని గ్రామాలలో సర్పంచ్‌లు సరిగా స్పందించడం లేదని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్‌కు తెలుపగా,కలెక్టర్ స్పందిస్తూ అట్టి గ్రామాల సర్పంచ్‌లతో మాట్లాడుతూ... గ్రామాలలో వెంటనే అభివృద్ధి పనులకు సర్పంచ్‌లు సహకరించాలని రేపటి నుండి పనులను చేపట్టి రెండు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇంతే కాక ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మన ఊరు మనబడి పనులు కూడా చేపట్టి ఎఫ్‌టిఓలను ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని అన్నారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి,డిఈలు ,ఏఈలు,జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్,పలు మండలాల ఎంపిడిఓలు సర్పంచ్,పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయి

షాబాద్, మార్చి 23, ప్రభాతవార్త :

తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. గురువారం మండల పరిధిలోని మక్తగూడ గ్రామంలో 10గ్రామపంచాయతీల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మక్తగూడలో బీఆర్ఎస్ పార్టీ జెండాను జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతి మహేందర్‌రెడ్డిలతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు ఆయా గ్రామాల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కడుపులో బిడ్డగా ఉన్నప్పటి నుండి పెళ్లి వరకు కూడా గర్భిణీ స్త్రీలకు పోషకాహారం, కేసీఆర్ కిట్, గురుకుల పాఠశాలలు, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, ఇలాంటి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్న ఘతన సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేని పనులు బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత చేసిందన్నారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిస్తామన్నారు. షాబాద్ మండలంలో చందన్‌వెళ్లి, సీతారాంపూర్‌లో నెలకొన్న పరిశ్రమల వల్ల యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరవేయాలన్నారు. ఎన్నికల ముందు వచ్చే పగటి వేశగాళ్లను నమ్మి మోసపోవద్దన్నారు. మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్‌రావు, ఏఎంసీ మాజీ చైర్మెన్లు వెంకటయ్య, నక్క శ్రీనివాస గౌడ్, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మల్లేష్, నాయకులు బిపి.వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, ఆయా గ్రామాల కార్యకర్తలు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య

సిఎం కెసిఆర్ కృషితోనే పంచాయతీలకు అవార్డులు

డబిల్‌పూర్ సర్పంచ్ గీత భాగ్యరెడ్డికి అవార్డును అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి

-మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, మార్చి 23. ప్రభాతవార్త ఃి

రాష్ట్రంలో గ్రామాల అభ్యున్నతికి సీఎం కేసీఆర్ చేపట్టిన చర్యలతో దేశంలోనె అత్యుత్తమ గ్రామ పంచాయతీలుగా తెలంగాణలోని పంచాయతీలు నిలిచాయని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. అంతర్జాతీయ గ్రామీణ పంచాయతీ అవార్డుల ప్రధానం సందర్భంగా మేడ్చల్ మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీలకు దీన్ దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ స్టేట్ వికాస్ పురస్కార్ మండలంలోని గ్రామ పంచాయతీలకు అవార్డులను మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం మౌళిక వసతుల కల్పనకు కృషి చేసిందని అన్నారు. గ్రామ గ్రామాన డంపింగ్ యార్డులు, వైకుంఠదామాలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు, నర్సరీలు ఏర్పడ్డాయని తెలిపారు. అందువల్లే దేశంలో ఏ రాష్ట్రంలో లేని విదంగా తెలంగాణలోని గ్రామ పంచాయతీలు ఉత్తమ పంచాయతీలుగా నిలిచాయన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గ్రామాల్లో ఉత్తమ సేవలు అందించి ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నందారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ నందరెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, ఎంపిడిఓ పద్మావతి, సొసైటీ చైర్మన్ సురేష్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు రాజమల్లారెడ్డి, గోపాల్‌రెడ్డి, భాగ్యరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర నాటక ప్రదర్శన

- ప్రారంభించిన కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి

కళాకారులకు శుభాకాంక్షలు జడ్పీటీసీ తాండ్రవిశాలశ్రవణ్‌రెడ్డి, తదితరులు

షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) :

తెలుగు నామ సంవత్సర శోభకృత్ ఉగాది పర్వదినోత్సవాన్ని పురస్కరించుకొని షాద్‌నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పాపిరెడ్డిగూడ గ్రామంలో బుధవారం రాత్రి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నాటక పున: ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ సర్పంచి విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ పెద్దలతో కలిసి నాటకాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర నేటి యువత తప్పకుండా తెలుసుకోవాలని, ఇలాంటి నాటకాల ద్వార ప్రజలకు, యువతకు ఆయన గొప్పతనం మరింత సరలంగా అర్థమవుతుందని అన్నారు. అంతరించిపోతున్న నాటకాల ప్రదర్శనను ఎన్నో ఏళ్ల తర్వాత ప్రజల కరతాల ధ్వనులతో, ఆనందోత్సవాల మధ్య పున: ప్రదరశనను చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఉగాది పర్వదినోత్సవం సందర్భంగా నిర్వహించే ఈ నాటక ప్రదర్శన 24, 26, 28వ తేదీలలో వివిధ బాగాలుగా ప్రదర్శించడం జరుగుతుందని నాటక మండలి తెలిపారు. ఈ నాటక ప్రదర్శ ప్రదర్శించడానికి సహకారం అందించిన వారిలో కీ॥శే॥ తాండ్ర నారాయణరెడ్డి కుటుంబికులు, పి.కృష్ణయ్య, ఎం.డి. జహంగీర్, ఆకుల రామచంద్రయ్య, పి.సుధాకర్, కందాడ లక్ష్మయ్య,బి.జంగయ్య,తాండ్ర వెంకట్‌రెడ్డి, కె.పెంటోజీ, ఎల్.ఫకీరయ్యగౌడ్, ఎల్. శ్రీనివాసులుగౌడ్, ఆంజనేయయులు, ఎస్.బాలయ్య, ఎస్. సుధాకర్, పి.యాదయ్య, బాలరాజు, సత్యంగౌడ్, వి.లింగం, వి.శేఖరయ్య తదితరులు ఉన్నారు.

అమర వీరుల త్యాగాలు మరువలేనివి

- కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్

షాద్‌నగర్, మార్చి 23, (ప్రభాతవార్త) : దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సహితం లెక్క చేయకుండా అమరులైన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల త్యాగాలు ఎన్నటికీ మరువలేనివని షాద్‌నగర్ మున్సిపల్ 22వ వార్డు కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్ అన్నారు. గురువారం భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతి సందర్భంగా 22వ వార్డులో ఉన్న భగత్ సింగ్ విగ్రహం వద్ద కౌన్సిలర్ ఆధ్వర్యంలో కాలనీ వాసులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్ సరితాయాదగిరియాదవ్ మాట్లాడుతూ... 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్ర్యం కోసం తన ప్రాణాలను అర్పించిన భగత్ సింగ్ త్యాగాన్ని ఎన్నటికి మరువలేనిదని, నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోని దేశ అభివృద్ధికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా భగత్ సింగ్‌తో పాటు రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లను బ్రిటీష్ ప్రభుత్వం ఉరి తీసిందని, కాసేపట్లో ఉరికంభం ఎక్కబోతున్న భగత్ సింగ్ ముఖంలో కాసింత కూడా భయం, ఆందోళన లేకపోవడం పట్ల ఆయన దేశభక్తి గొప్పతనాన్ని ప్రజలకు తెలియజేస్తుందని ఆమె కొనియాడారు. భగత్ సింగ్ మొక్కవోని ధైర్యంతో ఉరి కొయ్య ముందు నిలుచున్నారని, ఆయన వెంటే ఆయన స్నేహితులు సహితం దేశం కోసం తమ ప్రాణాలు అర్పించడానికి ఎప్పుడో సిద్ధమయ్యామని వాళ్లు నినాదించడం చాలా గొప్ప విషయమన్నారు. దేశం కోసం వాళ్ల తెగువ, సాహసమే నేటి తరాలకూ ఆదర్శం కావాలని, వారి ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ కొండ చంద్రశేఖర్‌గౌడ్, కార్మిక నేత పినపాక ప్రభాకర్, బీఆర్ఎస్ మున్సిపల్ కార్యదర్శి మలినేని సాంబశివరావు, కాలనీ వాసులు నాయకులు భిక్షపతి, రోమియో రమేష్, బాస రాజు, ఇప్పలపల్లి సురేష్ నర్సింలు, ఖాజా, డాక్టర్ ప్రవీణ్, నర్సింలు యాదవ్, వంటల శ్రీను, నర్సింలు యాదవ్, వెంకటేష్‌యాదవ్, మంగలి సురేష్, మంగలి శ్రీను, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

. భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న కౌన్సిలర్, తదితరులు

మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

-ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్

మేడిగడ్డలో సిసి రోడ్ల పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

ఆమనగల్లు, మార్చి23, ప్రభాతవార్త:

నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికబద్ధంగా ముందుకు సాగుతున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ అన్నారు. మారుమూల గ్రామాలలో కూడా మౌలిక వసతులను కల్పిస్తున్నామని, రహదారులు, సిసిరోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పరిచి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. ఆమనగల్లు మండలం మేడిగడ్డ గ్రామంలో గురువారం ఎంపిపి అనితవిజయ్, జడ్పిటీసీ అనురాధపత్య నాయక్, సర్పంచ్ అంబర్‌సింగ్‌లతో కలిసి ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్ సిసి రోడ్ల పనులను ప్రారంభించారు. రూ. 30లక్షల నిధులతో నూతనంగా సిసిరోడ్డును నిర్మించనున్నారు. ఈసందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. తండాలు, మారుమూల గ్రామాలు ప్రత్యేక పంచాయతీలుగా ఆవిర్భవించి నేడు ప్రగతి పథంలో దూసుకుపోతున్నాయన్నారు. అన్ని గ్రామాలకు సమాన ప్రాధాన్యతినిస్తూ అభివృద్ధి చేపడుతున్నామని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో ఎస్సి ఎస్టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు పత్యనాయక్, సయ్యద్ ఖలీల్, విఠాయిపల్లి రమేశ్, పూసలి భాస్కర్, రమేశ్‌నాయక్, దేరంగుల వెంకటేశ్, రవిందర్‌నాయక్, శంకర్‌నాయక్, రాములు, శేఖర్,కిషన్‌నాయక్ పాల్గొన్నారు.

చెత్తను శుభ్రం చేయించిన అధికారులు

-(వార్త కథనానికి స్పందన)

చెత్తను శుభ్రం చేయిస్తున్న అధికారి

మొయినాబాద్, మార్చి 23, ప్రభాతవార్త : వార్త కథనానికి స్పందన మొయినాబాద్ మండలంలోని కాశీంబౌలి పంచాయితీ అనుబంధ గ్రామమైన నజీబ్ నగర్ గ్రామ రెవెన్యూలోని మృతసంజీవని ఆశ్రమంలో ప్రాంగణంలులో అర్ధరాత్రి సమయంలో ఇష్టానుసారంగా వ్యర్థాలను కాల్చుతు, పర్యావరణం, ఇటు గ్రామస్తులకు పొగ కమ్ముకోని తీవ్ర ఇబ్బందుకు గురౌతున్నారని గ్రామస్తులు వార్త పత్రిక ద్వార అధికారులు స్పందించాలంటు ఇచ్చిన కథనానికి అధికారులు స్పందించి వెంటనే ఉదయం పంచాయితీ సెక్రెటరి మహేశ్వర్ గ్రామ పంచాయితీ సిబ్బందిని తీసుకోని ఆశ్రమం వద్దకు వెళ్లి అక్కడ ఉన్న చెత్తను పూర్తిగా తీసివేసి శుభ్రం చేశారు, ఇంకోక్కసారి ఇక్కడ కాల్చకూడదని, ఏమైన చెత్త ఉంటే గ్రామ పంచాయితీ సిబ్బంది వస్తుందని రోజు చెత్త బండిలో వేయాలని వారికి సూచించారు, ఇంకోక్కసారి ఇలాంటి వ్యర్థాలను కాల్చోదంటు హెచ్చరించారు. మరోకసారి వ్యర్థాలను కాల్చితే ఆశ్రమం పై చర్యలు తీసుకుంటామని అన్నారు. వార్త కథనానికి అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నందుకు గాను గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఎన్నో నెలల తరబడి ఉన్న సమస్యకు పరిష్కారం దోరకడంతో గ్రామ స్తులు ఊపిరి పీల్చుకున్నారు,

ముస్లిం వెల్ఫేర్ నూతన కార్యవర్గం ఎన్నిక చెల్లదు

తాండూరు, మార్చి 23, ప్రభాతవార్త :

తాండూరు ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక చెల్లదని అసోసియేషన్ అధ్యక్షులు ఖుర్షిద్ ఉస్సేన్, ఎంఐఎం అధ్యక్షులు హాది షహోరీలు పేర్కొ